# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 395 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.14.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇంచార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078

97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## ఆ సీటులో కూర్చోవడం వల్లే ప్రాణాలతో బయటపడ్డాడు!




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 13

అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో విశ్వాస్ కుమార్ రమేశ్ (40) మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. విమానంలో 11A సీటులో కూర్చున్న విశ్వాస్, ప్రమాదం జరిగిన క్షణాల్లోనే తన ముందున్న ఎమర్జెన్సీ డోర్ ద్వారా బయటకి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. ఈ ఘటనలో ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి. సాధారణంగా 11A సీటుకు కిటికీ ఉండదు కాబట్టి.. ప్రయాణికులు ఆ సీటును ఎంచుకోవడానికి ఆసక్తి చూపరు. కానీ అదే సీటు విశ్వాస్‌కు ప్రాణ భిక్ష పెట్టింది.

## వారంరోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ రావచ్చు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 13

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండండి తన స్వంత నియోజకవర్గంలోని కొత్తగూడ మండల పర్యటనలో మంత్రి సీతక్క.

## మంచి విద్య కోసం ఎంత ఖర్చైనా పెడతాం సీఎం



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 13

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలో అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలని.. మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత ఖర్చైనా వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కంటే ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని తెలిపారు.

## విద్యా శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 13

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడమే లక్ష్య ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలి ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణకు ఎంత ఖర్చు అయినా వెనుకాడేది లేదు రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లు ఉన్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నాం- సీఎం రేవంత్ రెడ్డి.

## ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ ఇని డీప పెంచింది. 3.64% డీప పెంచుతూ ఉత్తర్వులు



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

**ALLOWANCES**- Dearness Allowance – Revision of Dearness Allowance to the State Government Employees from 01.01.2023 - Sanctioned –Orders- Issued.

FINANCE (HRM.IV) DEPARTMENT

G.O.Ms.No.78 Dated:13th June, 2025.

Read the following: -

1. G.O.Ms.No.73, Law (LA&J, SC-F) Department, dated: 01.05.2010.
2. G.O.Ms.No.171, Finance (PC.III) Department, dated: 13.05.2010.
3. G.O.Ms.No.36, Finance (HRM.IV) Department, dated: 1.6.2019.
4. G.O.Ms.No.88, Finance (HRM.IV) Department, dated: 6.11.2019.
5. G.O.Ms.No.69, Finance (HRM.IV) Department, dated: 23.10.2020.
6. G.O.Ms.No.51, Finance (HRM.IV) Department, dated: 11.06.2021.
7. G.O.Ms.No.52, Finance (HRM.IV) Department, dated: 11.06.2021.
8. G.O.Ms.No.3, Finance (HRM.IV) Department, dated: 19.01.2022.
9. G.O.Ms.No.111, General Administration (J&RA) Department, dated: 22.10.2022.
10. G.O.Ms.No.9, Finance (HRM.IV) Department, dated: 23.1.2023.
11. G.O.Ms.No.50, Finance (HRM.IV) Department, dated: 19.06.2023.
12. O.M. No.1/3/2022-E. II(B), dated: 03.10.2022 of Department of Expenditure, Ministry of Finance, Government of India.
13. G.O.Ms.No.120, Finance (HRM.IV) Department, dated: 30.10.2024.
14. O.M. No.1/1/2023-E. II(B), dated: 03.04.2023 of Department of expenditure, Ministry of Finance, Government of India.

&&&

ORDER:

Government hereby order revision of the Dearness Allowance (DA), sanctioned vide reference 14th read above to the employees of Government of Telangana from 26.39% of basic pay to 30.03% of basic pay from 1st January, 2023.

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 13

ఇచ్చింది. పెంచిన డీఏ 2023 జనవరి 1 నుంచి వర్తించనుంది. ఇటీవల రెండు డీఏలు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఇవాళ ఒక డీఏ ఇచ్చిన ప్రభుత్వం మరో 6 నెలల తర్వాత మరో డీఏ అందించనుంది.

## "మనిషి చివరి మజిలీ చావే...! మిగతాదంతా నాటకమే !"

### "పంచభూతాలు ఉగ్రరూపం దాల్తే విలయాతాండవమే..!

### చుంచు కుమార్ ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు

నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జూన్ 13

"నాకు డబ్బు ఉంది ఆస్తులు ఉన్నాయి –నా వెనుక వాడున్నాడు వీడున్నాడు" అంటూ రెచ్చిపోయే కొంతమంది తమ శాశ్వతాన్ని ఎప్పటికీ మరచిపోతున్నారు.

కానీ ఒక్క నిజం చాలు:

"చావు చెప్పి రాదు మిత్రమా ! ఒక్కసారైనా దాదాపుగా వచ్చేసినపుడు ధనము, అధికారం, బలము all fail. చివరకు మిగిలేది నీ కర్మ – నీ ధర్మం (గుణం )మాత్రమే."– చుంచు కుమార్

ఈ మర్మాన్ని, ఈ కలియుగ భయానక చిత్రాన్ని వివరించేందుకు ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ తగిన ఉదాహరణతో స్పందించారు.

"పంచభూతాలకు కోపం తెప్పిస్తే – అవే విలయ రూపంలో ప్రత్యక్షమవుతాయి!"

అహ్మదాబాద్ అగ్నిప్రమాదం గుండె కలిచే దృశ్యాలను అందించింది. వృత్తి పరంగా గొప్ప స్థానాల్లో ఉన్న వారు ఒక్క క్షణంలో మంటల్లో ఆహుతయ్యారు. కానీ ఆశ్చర్యం ఏమిటంటే?

భగవద్గీత – ఆ పవిత్ర గ్రంథం మాత్రం ఆ చోటే నిలిచి కాలిపోలేదు..!

అదే చుంచు కుమార్ ధర్మ సందేశం:

"దైవ సాక్షిగా నిలిచిన గీత కాలిపోకపోవడం నాస్తికులకు, అధర్మంలో నమ్మకంగా ఉన్నవారికి ప్రకృతి ఇచ్చిన బలమైన సందేశం! ఇది ఒక్క సంఘటన కాదు – ధర్మం నిలిచిందనే సాక్ష్యం!"

"ధర్మమే రక్ష...!"

"పంచభూతాలను అపవిత్రం చేస్తే అవే మన శత్రువులుగా మారుతాయి, వాటిని పూజిస్తే – అవే మన రక్షకులు. ఉదాహరణకి రమేష్ విశ్వాస్ కుమార్ ప్రాణాపాయ సంఘటన నుండి బయటపడడం దానికి నిదర్శనం" అని చుంచు కుమార్ తెలిపారు.

అగ్ని నుండి జీవించి బయటపడిన ఒకే ఒక వ్యక్తి దైవ దయకు సాక్ష్యం అని పేర్కొన్నారు. ఆయన స్పష్టంగా చెప్పారు:

"ప్రకృతి విలయతాండవం చేస్తే ఎదుర్కొనగల శక్తి లేదు. కానీ ఆ విలయాన్ని ఆపే శక్తి ఉంది – అదే ధర్మం!"

"రాముడు, కృష్ణుడు ఎందుకు ధర్మ స్వరూపులయ్యారు?"



"వారు ప్రకృతిని పూజించేవారు, తల్లిని దేవతగా, కుటుంబాన్ని దైవంగా భావించేవారు. అందుకే ఆ కాలంలో ప్రకృతి ఎప్పుడూ అనుగ్రహంగా ఉంది – శిక్షగా లేదు. ఇప్పుడు మనం కూడా అదే మార్గాన్ని అనుసరించాలి," అన్నారు చుంచు కుమార్.

"ఇప్పటికైనా మారుదాం – ప్రకృతికి సేవ అర్పిద్దాం!"

ప్రస్తుతం మనం చూస్తున్న ప్రకృతి వైపరీత్యాలు తామే కాదు – మన తప్పుల ప్రతిఫలం.

"ఇప్పటికైనా మన పాపాలను ఆపాలి. ప్రకృతిని పూజిద్దాం. పంచభూతాలను గౌరవిద్దాం. ధర్మాన్ని బ్రతికిద్దాం. అది మనల్ని కాపాడుతుంది," అని స్పష్టం చేశారు.

"జీవితం నాటకం అయితే దాని ముగింపు పవిత్రంగా ఉండాలి"

"మన బతుకూ ఒక నాటకం. కానీ ఆ నాటకాన్ని విలువగా ముగించాలంటే మనలో గుణం ఉండాలి. మన ధనం కాదు మన గుణమే చివరకు మిగిలేది. ఆ దృక్పథమే మనల్ని మానవాళికి దారితీస్తుంది," అని హితవు పలికారు.

## ముగ్గురు మంత్రులకు సీఎం రేవంత్ బిగ్ షాక్

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 13

తెలంగాణ రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. ముగ్గురు సీనియర్ మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి బిగ్ షాక్ ఇచ్చారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, కొండాసురేఖలకు జిల్లాఇన్‌చార్జ్ బాధ్యతలు నుంచి తొలగించారు. వారి స్థానంలో కొత్త మంత్రులకు జిల్లా ఇంఛార్జ్ బాధ్యతలు అప్పగించారు. గడ్డం వివేక్‌కు ఉమ్మడి మెదక్ జిల్లా బాధ్యతలు, అడ్లూరి లక్ష్మణ్‌కు నల్లగొండ జిల్లా, ఖమ్మం జిల్లా ఇంఛార్జిగా వాకిటి శ్రీహరికి బాధ్యతలు అప్పగించారు. గతంలో ఖమ్మం జిల్లా ఇంఛార్జిగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మెదక్ జిల్లా ఇంఛార్జిగా పనిచేసిన కొండా సురేఖ, కరీంనగర్ జిల్లా ఇంఛార్జిగా పనిచేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి లు పని చేశారు. అలాగే ఇదివరకే మంత్రివర్గంలో ఉన్న కొందరికి జిల్లాల ఇంఛార్జ్‌ల బాధ్యతలు మార్పులు చేశారు. నల్లగొండ జిల్లా ఇంఛార్జిగాఉన్న తుమ్మలకు కరీంనగర్ జిల్లా బాధ్యతలు అప్పగించారు. నిజామాబాద్ జిల్లా ఇంఛార్జిగా ఉన్న జూపల్లికి




ఆదిలాబాద్, ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జిగా ఉన్న సీతక్కకు నిజామాబాద్ జిల్లా కేటాయించారు. గత కొన్నిరోజులుగా కొండా సురేఖ మంత్రి పదవి పోతుందని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

## ఏకైక మృత్యుంజయుడు రమేశ్ ను ప్రత్యేకంగా కలిసిన మోదీ

గుజరాత్/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 13

అహ్మదాబాద్ విమాన ప్రమాదస్థలిని పరిశీలించిన మోదీ పీఎం వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర, కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమేశ్ ను పరామర్శించిన ప్రధాని అహ్మదాబాద్ ఘోర విమాన ప్రమాద ఘటన యావత్ దేశాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. నిన్న జరిగిన ఈ ఘోర దుర్ఘటనలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. కేవలం ఒక వ్యక్తి మాత్రమే మృత్యుంజయుడిగా నిలిచారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అహ్మదాబాద్‌లో పర్యటించి, ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోదీ, నేరుగా మేఘానీనగర్‌లోని ప్రమాద స్థలానికి వెళ్లారు. ఆయన వెంట గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ఉన్నారు. ప్రమాదం జరిగిన తీరును, సహాయక చర్యల పురోగతిని అధికారులు ప్రధానికి వివరించారు. అనంతరం, ఈ దుర్ఘటనలో అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడిన ఏకైక వ్యక్తి, భారత సంతతికి చెందిన బ్రిటిష్ జాతీయుడు




విశ్వాశ్ కుమార్ రమేశ్‌ను ఆసుపత్రిలో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎక్స్ వేదికగా నిన్న మోదీ పేర్కొన్నారు. "ఈ విషాదం మాటలకు అందనిది. ఈ దుఃఖ సమయంలో, బాధితులందరి గురించి నా ఆలోచనలు ఉన్నాయి. బాధితులకు సహాయం చేయడానికి మంత్రులు, అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాను" అని ఆయన తెలిపారు.

# ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల, ఉప్పరపల్లి యందు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ సరస్వతీ దేవి పూజ కార్యక్రమం నిర్వహించి తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులచే సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు చదువులో చక్కగా రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సాయినాథ్, ఉపాధ్యాయులు పావని, జగదీష్, అంగన్వాడి టీచర్ అరుణ తల్లిదండ్రులు అజయ్ నాయుడు, రాధమ్మ,,అంబిక, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు

# మాజీ శాసనసభ్యులు దివంగత నేత కొత్తకోట దయాకర్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించిన మాగనూర్ మండల నాయకులు



**జనివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట. జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం కేంద్రంలో మాజీ శాసనసభ్యులు దివంగత నేత కొత్తకోట దయాకర్ రెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా దయాకర్ రెడ్డి అభిమానులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ మక్తల్, దేవరకద్ర నియోజకవర్గాలు రెండు కళ్ళగా భావించి ప్రజల్లో చేరగని ముద్ర వేసి దేశంలో ఒకే పార్టీలో ఉండి భార్యాభర్తలు శాసనసభకు వెళ్ళిన ఘనత కొత్తకోట దయాకర్ రెడ్డి దంపతులది.కార్యకర్తలను ప్రేమతో పేరు పెట్టి పిలిచి వాల కష్ట సుఖాల్లో తోడు ఉంటూ! కార్యకర్తను తమ సొంత కుటుంబాల్లో ఒక్కడిగా భావించేవారు, తన ఇంటికీ వేళ్ళినా ప్రతి ఒక్కరికీ అన్నం పెట్టి కడుపు నింపిన గుణం ఆయనది. ఆయన మన మధ్య ఇప్పుడు లేకపోయినా ఇప్పుడికీ ఆయనను కార్యకర్తలు గుర్తు చేసుకున్నప్పుడల్లా వాళ్ళ హృదయాలు కన్నీటితో తడుస్తూనాయి అంటే దయాకర్ రెడ్డి అంటే ఏంటో దానికి నిదర్శనం ఇదే! ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎందరినో నాయకులుగా తయారుచేసినారు , కార్యకర్త స్థాయి నుంచి నాయకులుగా తీర్చిదిద్దారు. ఆయన తయారుచేసిన నాయకుల్లో నేడు మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఒక్కరూ.దయాకర్ రెడ్డి ఆశయ సాధనలో మనం అందరం భాగం అవుదాం అన్నారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు %ఁ% బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరసింహా రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తిప్పయ్య,

ఉపసర్పంచ్ సుధాంజనేయులు, యాకుబ్ అలీ, పూంజనూర్ మహాదేవ్, వేణుగోపాల్, బివియన్ నరేష్, తాయప్ప, వాకిటి వాళి, మారెప్ప, టి.రమేష్,రవి, సురేష్, మహేష్, కృష్ణ రెడ్డి, పి.నర్సింలు ఆంజనేయులు గౌడ్,మహాదేవ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# విమానం కాలిబూడిదైనా బ్లాక్ బాక్స్ సేఫ్ ఎందుకంటే?




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 13**

విమాన ప్రమాదం తర్వాత దానికి గల కారణాలు తెలుసుకునే బ్లాక్బాక్స్ కోసం అధికారులు వెతుకుతుంటారు. అయితే విమానం మొత్తం కాలిపోయినా బ్లాక్బాక్స్ సేఫ్గా ఉంటుంది. దీనిని టైటానియంతో తయారు చేసి, ఓ దృఢమైన పెట్టెలో భద్రపరుస్తారు. విమానం కూలిన నెలరోజుల వరకూ ఇది సిగ్నల్స్ పంపుతుంది. నీటిలో పడ్డా కూడా సిగ్నల్స్ ఇస్తుంది. అందులో ఉండే లొకేటర్ బీకాన్ ద్వారా బ్లాక్ బాక్సును అధికారులు సులభంగా గుర్తిస్తారు.

# జోరు వానలో మంత్రి వాకిటి శ్రీహరి కార్యక్రమం



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా. కాంగ్రెస్ పార్టీ ఎసిసి ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో భాగంగా నియోజకవర్గంలోని 6 మండలాలలోని నూతన గ్రామ ,మండల కమిటీల కార్యవర్గ ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, డైరీ డెవలప్మెంట్, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి వర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ,స్థానిక శాసన సభ్యులు శ్రీ వేముల వీరేశం , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అనంతరం గౌరవ మంత్రి వర్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదోడి పార్టీ అని అందుకు నిదర్శనం గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో పనిచేసిన నన్ను వార్డు మెంబర్ స్థాయి నుండి మంత్రిగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు గౌరవ మంత్రివర్యులు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతుండగా జోరుగా వాన కురవడంతో కార్యక్రమానికి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు వానను సైతం లెక్కచేయకుండా మంత్రిగారి ప్రసంగాన్ని ఆసాంతం విని చప్పట్లతో వారి మద్దతును తెలుపుతూ మొదటిసారిగా తమ నియోజకవర్గ కేంద్రానికి విచ్చేసిన మంత్రి కి శుభాకాంక్షలు తెలియజేశారు పార్టీకి వాటి అభివృద్ధికి పూర్తి సమయానికి కేటాయించి తన వంతుగా శక్తి వంచన లేకుండా పనిచేయాలని ఆసక్తిగల వారు ఎవరైనా సరే గ్రామ ,మండల కమిటీల కొరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గంలోని ఆరు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజనంలో మెనూ తప్పనిసరిగా పాటించాలి : డిఇఓ వెంకటేశ్వర చారి





**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

ఆనందఖని,కొత్తగూడెంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణా కేంద్రం లో, జిల్లాలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు మరియు మధ్యాహ్న భోజన కార్మికులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ,మధ్యాహ్న భోజనం తయారు చేసే ముందు పాత్రలను పరిశుభ్రంగా కడగాలని,మెనూ ప్రకారమే భోజనం తయారు చేసి, నాణ్యమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని తెలియజేశారు. ఈరోజు శిక్షణలో పాల్గొన్నవారు, తదుపరి కాంప్లెక్స్ స్థాయిలో మిగతా పాఠశాలల వారికి కూడా శిక్షణ ఇవ్వవలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎ.నాగరాజ శేఖర్, ఎస్క.సైదులు, యన్.సతీష్ కుమార్, ఎఫ్ ఏ ఓ శ్రీనివాస్ రావు, జిల్లా రిసోర్స్ పర్సన్లు గా ప్రధానోపాధ్యాయులు బాబూలాల్, రవి, కాంప్లెక్స్ హెచ్ ఎం లు మరియు ఎండిఎం వర్కర్స్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ



**సంగారెడ్డి: జూన్ 13 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో ఫీజులో 50 శాతం రాయితీ ప్రకటించింది. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా విద్య అధికారి వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. సంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం వరకు ఫీజులో రాయితీ కల్పించాలని సంగారెడ్డి జిల్లా విద్యాశాధికారి (డీఈఓ) వెంకటేశ్వర్లు యాజమాన్యాలను కోరారు. దీనికి సంబంధించి ఉత్తర్వులను జూన్ 11న విడుదల చేశారు. సంగారెడ్డి జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో 50 శాతం వరకు ఫీజులో రాయితీ కల్పించాలని సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సాయినాథ్, ఉపాధ్యక్షులు ఎర్ర. వీరేందర్ కోరారు. దీనికి డీఈవో వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించారు. వెంటనే ఉత్తర్వులు జారీ చేశారు. ఏదైనా పాఠశాల యాజమాన్యం వినకపోతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఉత్తర్వులు జారీ చేయడం పట్ల డీఈవో వెంకటేశ్వర్లుకు సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సాయినాథ్, కార్యదర్శి ఎర్ర. వీరేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సాయినాథ్ మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని సంగారెడ్డి జిల్లాలోని జర్నలిస్టులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు.పోషక ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

## విద్యార్థులకు అన్నం వడ్డిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు శివరామ్ రెడ్డి





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం అడివి సత్యారం గ్రామ అంగన్వాడి కేంద్రంలో ఈ రోజు గర్భిణీలకు, బాలింతలకు, అంగన్వాడి చిన్నారులకు ఎగ్ బిర్యానీ వడ్డించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు జయానంద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు శివరాం రెడ్డి, నరసింహ రెడ్డి ,చాకలి మొగలప్పపాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య,

పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్ జి సునీత, హెల్పర్ వరలక్ష్మి, పేరెంట్ కమిటీ చైర్మన్ నర్సమ్మ , గ్రామస్తులు కుమ్మరి తాయప్ప ,బోడి నరసింహులు కాజనోళ్ల వెంకటప్ప,హరిజన్ వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేటు పాఠశాలల పై చర్యలు తీసుకోండి

## -పటాన్ చెరు మండల విద్యాశాఖాధికారి కి వినతి పత్రం
## -నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్

**పటాన్ చేరు: జూన్ 13 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

మండల పరిధిలో అధిక ఫీజులు వసూలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రవేటు పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ మండల విద్యాశాఖాధికారి నాగేశ్వర్ నాయక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అలాగే 2009 విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అడ్మిషన్ డొనేషన్ ఫీజు పేరుతో తల్లిదండ్రులపై అధిక భారాన్ని మోపుతున్నారని యూనిఫాం మరియు పుస్తకాలు అధికరేట్లకు అమ్ముతు నిభందనలకు తూట్లు పొడుస్తున్నారని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. పై విషయాలన్ని ఎం.ఈ ఓ దృష్టికి తీసుకెళ్ళిన మెట్టుశ్రీధర్ వాటి పై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయాలని మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది.



# పాఠశాల సమగ్ర అభివృద్ధి ఉపాధ్యాయుల కృషి ఘనం : అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ నాగరాజ శేఖర్

**నివాస్ న్యూస్ బూర్గంపాడు**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల పునర్ ప్రారంభం లో భాగంగా భద్రాది కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బత్తుల నగర్ పాఠశాల ను జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ నాగరాజా శేఖర్ సందర్శించడం జరిగింది. బడిబాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పేరెంట్స్ సమావేశం లో వారు పాల్గొని పాఠశాల ఆవాస ప్రాంతంలో డ్రాప్ అవుట్ లేకుండా ఐదు సంవత్సరాల నిండిన పిల్లలను పాఠశాలలో నమోదు చేయాలని, అందుకు ప్రధానోపాధ్యాయులకు సహకరించాలని మీ అందరి బాధ్యత అని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులకు కోరడం జరిగింది. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు దుస్తుల పంపిణీ,



పాఠ్యపుస్తకాల పంపిణీ నిర్వహించి పాఠశాల ప్రాంగణంలోని ఇంకుడు గుంట,బాలబాలిగల టాయిలెట్స్,త్రాగునీరు, పాఠశాల పరిశుభ్రతను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.కిచెన్ గార్డెన్ నిర్వహణ తీరును చూసి ఎండాకాలం సైతం మొక్కలు ఎండిపోకుండా వాటికి నీరు అందించేలా చర్యలు తీసుకుంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సపావత్ బాలకృష్ణ చౌహాన్, ఉపాధ్యాయులు భాస్కర్ కృషిని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల సమగ్ర అభివృద్ధి కోసం ఇరువురి ఉపాధ్యాయుల కృషిని పిల్లల తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు గారితో మాట్లాడుతూ ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సాహెూ ఉపాధ్యాయులు భాస్కర్ గారు, అంగన్వాడీ టీచర్ జ్యోతి గారు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు, యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాన్ని మొత్తం బలిగొన్న హమ్మద్ బాద్ విమాన ప్రమాదం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 13**

ప్రతీక్ జోషి ఆరు సంవత్సరాలుగా లండన్‌లో నివసిస్తున్నాడు. సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్ అయిన ఆయన, తన భార్య మరియు ముగ్గురు చిన్న పిల్లల కోసం విదేశాల్లో జీవితాన్ని నిర్మించుకోవాలని చాలా కాలంగా కలలు కన్నారు, వారు భారతదేశంలోనే ఉన్నారు. తగిన అనుమతుల కోసం సంవత్సరాలుగా వేచి ఉన్న తర్వాత ఆ కల చివరకు నెరవేరుతోంది. కేవలం రెండు రోజుల క్రితం, ఉదయపూర్‌లో ప్రఖ్యాత వైద్యురాలు అయిన అతని భార్య డాక్టర్ కోమి వ్యాస్ తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. బ్యాగులు ప్యాక్ చేయబడ్డాయి, భవిష్యత్తు అందుబాటులో ఉందని వీడ్కోలు పలికారు. ఈ ఉదయం, ఆశ మరియు ఉత్సాహంతో నిండిన ఐదుగురు సభ్యుల కుటుంబం లండన్‌కు వెళ్లే ఎయిర్ ఇండియా విమానం 171 ఎక్కారు. వారు సెల్ఫీ తీసుకున్నారు. దానిని బంధువులకు పంపారు. కొత్త జీవితానికి వన్-వే ప్రయాణం. కానీ వారు ఎప్పటికీ దానిని సాధించలేదు. విమానం కూలిపోయింది. ఎవరూ బ్రతకలేదు. కొన్ని క్షణాల్లో, జీవితకాల కలలు బూడిదగా మారాయి. క్రూరమైన జ్ఞాపకం, జీవితం




భయంకరంగా పెళుసుగా ఉంటుంది. మీరు నిర్మించే ప్రతిదీ, మీరు ఆశించే ప్రతిదీ, మీరు ఇష్టపడే ప్రతిదీ, ఇవన్నీ ఒక దారంతో వేలాడుతున్నాయి. కాబట్టి మీరు జీవించగలిగినంత వరకు, ప్రేమించండి మరియు రేపు ఆనందం ప్రారంభమయ్యే వరకు వేచి ఉండకండి..

# కుప్పడం పట్టుచీరలకు జాతీయ అవార్డు

బాపట్ల జిల్లా : **నివాస్ న్యూస్ ప్రతినిధి** చీరాల కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డు లభించింది. ఒకే జిల్లా – ఒకే ఉత్పత్తి (ఒడిఒపి) కింద కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డును ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. జులై 14న న్యూఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జాతీయ అవార్డుల ప్రదానోత్సవం జరగనుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. చీరాల కుప్పడం పట్టు చీరకు ప్రకటించిన జాతీయ అవార్డును బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి అందుకోనున్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలో ఈ ఏడాది జనవరి తొమ్మిదిన కేంద్ర బృందం సభ్యులు ఇష్‌దీప్, డాక్టర్ దివ్యడింగ్రా%ొ% బాపట్ల జిల్లా చీరాలలో పర్యటించారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కుప్పడం చీరల ప్రదర్శనను కేంద్ర బృందం సభ్యులు, జిల్లా కలెక్టర్ కలిసి పరిశీలించారు. ఆ సమయంలోనే చీరాలలో చేనేత వస్త్రాలైన కుప్పడం చీరల ఉత్పత్తులు, అమ్మకాలు, చేనేత కార్మికుల జీవన స్థితిగతులపై కేంద్ర బృందానికి కలెక్టర్ నివేదిక అందజేశారు. క్షుణ్ణంగా పరిశీలించిన కేంద్ర బృందం సభ్యులు చీరాల కుప్పడం చీరలకు ఒడిఒపి కింద గుర్తింపునిస్తూ జాతీయస్థాయి అవార్డును ప్రకటించింది.

# ఆలస్యమే ఆమెను కాపాడింది



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 13

అహ్మదాబాద్ విమాన ప్రమాదం జరిగిన తరుణంలో 10 నిమిషాల ఆలస్యం.. ఓ యువతి ప్రాణాలను కాపాడింది. ట్రాఫిక్ జామ్ కారణంగా 10 నిమిషాలు ఆలస్యం కావ డంతో విమాన ప్రమాదం నుంచి తప్పించుకుంది భూమి చౌహాన్ అనే మహిళ. అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లడానికి ఎయిరిండియా ఫ్లైట్ AI171ను బుక్ చేసుకుంది అయితే ఎయిర్ పోర్ట్ కు చేరుకునే క్రమంలో ట్రాఫిక్ జామ్ అవ్వడంతో పది నిమిషాలు ఆలస్యం అయింది. అప్పటికే టేకాఫ్ అయ్యి ఫ్లైట్ కొన్ని క్షణాల్లోనే కుప్పకూలింది. ఈ ప్రమాద ఘటన తనను ఒళ్లు గగు ర్పొడిచేలా చేసిందంటూ సోషల్ మీడియా వేదికగా స్పందించింది భూమి చౌహాన్. తనను వినాయకుడే కాపాడాడు అని పేర్కొంది. విమాన ప్రమాదం గురించి తెలుసుకున్న భూమి చౌహాన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు మీడియాతో మాట్లాడుతూ ట్రాఫిక్ వల్ల నేను పది నిమిషాలు ఆలస్యం అయిపోయాను పది నిమిషాల ముందు ఫ్లైట్ మిస్ అవ్వడం నాకు బాధ అనిపించింది, కానీ ఆలస్యమే నా జీవితాన్ని కాపాడింది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఆమె సానుభూతి తెలియజేశారు.

# ఏ ఐ జి ఆస్పత్రికి మాజీ సీఎం కెసిఆర్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 13

బి ఆర్ ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి సాధారణ ఆరోగ్య పరీక్షల నిమిత్తం రానున్నారు. ఆయనతో పాటు మాజీ MP సంతోష్ కుమార్, వేముల ప్రశాంత్ రెడ్డి సహా పలువురు నేతలు ఉంటారని బి ఆర్ ఎస్ వర్గాలు తెలిపాయి. అయితే, కేసీఆర్ ఉన్నట్టుండి ఆసుపత్రికి వెళ్లాలని నిర్ణయించుకోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# సీనియర్ల హోంఆశల్ని చిదిమేసిన రేవంత్ !



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 13

తెలంగాణ మంత్రి వర్గంలో కొత్తగా ముగ్గుర్ని తీసుకోవడంతో శాఖల పునర్ వ్యవస్థీకరణ చేయించాలని సీనియర్ మంత్రులు చేసిన ప్రయత్నాలను రేవంత్ విఫలం చేసినట్లుగా తెలుస్తోంది. రేవంత్ వద్ద హోం, మున్సిపల్, విద్య వంటి కీలకమైన శాఖలు ఉన్నాయి. వాటిని తమకు కేటాయించాలని పలువురు సీనియర్ మంత్రులు హకమాండ్ వద్ద లాబీయింగ్ చేశారు. ముఖ్యంగా హోం శాఖ కోసం చాలా గట్టిగానే ప్రయత్నాలు చేశారు కానీ.. రేవంత్ రెడ్డి వాటన్నింటినీ నిష్ఫలం చేశారని తెలుస్తోంది. ముగ్గురు మంత్రులతో ఆదివారం ప్రమాణం చేయించిన తర్వాత ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డి శాఖల విషయంపై సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ క్రమంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. భట్టి విక్రమార్క కూడా రెడీ అయ్యారు కానీ.. ఢిల్లీ నుంచి స్టాప్ సిగ్నల్ రావడంతో ఆగిపోయారు. మంత్రుల శాఖల్లో ఎలాంటి మార్పులు ఉండబోవని.. రేవంత్ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడి స్పష్టం చేశారు. కొత్త మంత్రులకు తన వద్ద ఉన్న శాఖలో ఇస్తానన్నారు. రేవంత్ వద్ద పదకొండు శాఖలు ఉన్నాయి. వాటిలో కొన్నింటిని కొత్త మంత్రులకు ఇస్తారు. పాత మంత్రులకు అవే శాఖలు కొనసాగుతాయి. ప్రభుత్వంలో పవర్ లో నెంబర్ టు గా మారాలంటే.. హోంశాఖ ఉండాలి. భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రులుగా ప్రమాణం చేసినప్పుడు ఆశాఖలు కేటాయిస్తారని అనుకున్నారు. కానీ రేవంత్ అధికారం పరంగా మరో పవర్ సెంటర్ లేకుండా చూసుకున్నారు. ఇప్పుడు అదే వ్యూహాన్ని పాటిస్తున్నారు. హోంశాఖ ఇవ్వాల్సి వస్తే.. తన కనుసన్నల్లో ఉండేవారికి ఇస్తారు లేకపోతే.. మిగతా పదవులు పంచే అవకాశం ఉంది.

# ఇద్దరు పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య!





ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 13

ఆంధ్రప్రదేశ్ ఇద్దరు పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎన్టీఆర్ జిల్లాలో చోటుచేసుకుంది. మైలవరానికి చెందిన వేములమడ రవిశంకర్, చంద్రికలకు లక్ష్మీ హిరణ్య(9), లీలాసాయి(7) సంతానం. రెండు నెలల కిందట పిల్లల్ని భర్త దగ్గరే వదిలేసి చంద్రిక వెళ్లిపోయింది. గురువారం ఇంటికొచ్చిన రవిశంకర్ తండ్రి.. ఇంటిలో దుర్వాసన రావడంతో కిటికీ తెరిచి చూడగా పిల్లలిద్దరూ చనిపోయి ఉన్నారు. తండ్రి పిల్లలను చంపి సూసైడ్ చేసుకున్నట్లు నోట్ లభ్యమైంది.

# ట్రేనింగ్ పొందిన మేస్త్రిలకు పీఎం విశ్వకర్మ కిట్లు పంపిణి చేసిన బీజేపీ మండల అధ్యక్షురాలు



ములుగు కన్నాయిగూడెం మండలం నివాస్ న్యూస్ జూన్ 13

జూన్ 13 శుక్రవారం రోజున కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో పీఎం విశ్వకర్మ ట్రేనింగ్ పొందిన మేస్త్రిలకు 25000వేల రూపాయలు విలువ చేసే ట్రేనింగ్ పొందిన భేన్ పిచర్స్ కు బీజేపీ మండల పార్టీ అధ్యక్షురాలు దుర్గం సమ్మక్క పంపిణి చేశారు అదేవిదంగా దుర్గం సమ్మక్క మాట్లాడుతూ కేంద్రం లో బీజేపీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాలకు సంక్షమా పథకాలు అందచేసి నిరుపేదలను అభివృద్ధి చెయ్యడమే లక్ష్యాంగా కేంద్ర ప్రభుత్వం ఈ రోజు లక్ష రూపాయలు లోన్ తో పాటు పీఎం విశ్వకర్మ ద్వారా 25000రూపాయలకిట్లు ట్రేనింగ్ఇచ్చి పంపిణి చెయ్యడం జరిగిందాని అన్నారు ఈ సమావేశం లో మండల ప్రధానకార్యదర్శి జనగాం ఆనంద్ ట్రైనింగ్ తీసుకున్నా బెన్ పిచర్స్ బిరెల్లి సంతోష్ కోడెల రవీందర్ బౌత్ కిసాన్ కుమ్మరి శ్రీను జాడి సమ్మక్క భౌత్ రంజిత్ సునార్కని గోవర్ధన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



నివాస్ న్యూస్ ప్రతినిధి

పెద్దవంగర: మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, ఉపాధ్యాయురాలు సౌభాగ్య పాఠశాలలో నూతనంగా చేరిన చిన్నారులకు పలకల పై అక్షరాలు దిద్దించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



నివాస్ న్యూస్ ప్రతినిధి

నవాబు పేట : నవపేట్ మండలంలోని నవపేట్, రేకుల చౌడపూర్ గ్రామాలకి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామచంద్రయ్య, యువజన అధ్యక్షులు నీలకంఠం,శంకర్ నాయక్, ఆనంద్, కొల్లి నరసింహులు, చిర్ప సత్యం,ఎరుకల రాము, వెంకటేష్, సంతోష్ నాయక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక సదుపాయాలతో ఎలిగేడు లో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్నాం: ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు!



పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ జూన్ 13

పెద్దపల్లి జిల్లాలో రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శుక్రవారం పర్యటించారు. మొదట మంత్రులు ఎలిగేడు పోలీస్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా..దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడు తూ... ఎలిగేడు మండలం లో ఏర్పాటు చేసిన 24 సంవత్సరాల తర్వాత స్థానిక ఎమ్మెల్యే కృషి ఫలితంగా నేడు నూతన పోలీస్ స్టేషను ప్రారంభిం చుకోవడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ మేరకు అత్యాధునిక సదుపాయల తో ఎలిగేడు మండలంలో పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేసుకున్నామన్నారు. సామాన్య ప్రజల కష్టాలను పరిష్కరించే దిశగా పోలీస్ అధికారులు నేడు విధులు నిర్వహిస్తున్నారని గ్రామ స్థాయి నుంచి పక్కాగా శాంతిభద్రతలు నిర్వహిం చేలా పోలీస్ వ్యవస్థ పని చేస్తుందని మంత్రి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..గత పాలకులు నాశనం చేసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ అదే సమయంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎలిగేడు మండలానికి అత్యధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. నిరుపేదలను స్పష్టంగా గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందజే యడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా నూతన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాట్లాడుతూ.. ఆర్థిక పరిస్థితిని గత పాలకులు విచ్ఛిన్నం చేసినప్పటికీ ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు. గత పాలకుల సంక్షేమ పథకాలు కొనసాగి స్తూ అదనంగా నూతనంగా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. గత పాలకులు తీసుకుని వచ్చిన ధరణి చట్టం వల్ల కేవలం పాలకుల కుటుంబ సభ్యులు మాత్రమే లబ్ది పొందారని, అనేక మంది రైతులకు కన్నీళ్లు మిగిల్చిన ధరణి చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసి భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు ఎమ్మెల్యే డా మురళి నాయక్





మహబూబాద్ నివాస్ న్యూస్ జూన్ 13

మహబూబాబాద్ నియోజక వర్గానికి 150 కోట్ల రూపాయల నిధులు మంజూరూ మహబూబాబాద్ నియోజక వర్గం లో నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీ మరియు ,మహబూబాబాద్ మున్సిపాలిటీలకు అభివృద్ధికి కొన్ని నిధులు కావాలని ముఖ్యమంత్రి ని ,మరియు ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి నీ మన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ అడిగగా వెంటనే కేసముద్రం మున్సిపాలిటీకి 100 కోట్ల రూపాయలు, మహబూబాబాద్ మున్సిపాలిటీకి 50 కోట్ల రూపాయలు మంజూరు చేసిన మన ప్రియతమా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిగారికి శాలువా కప్పి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మహబూబాబాద్ శాసన సభ్యులు డా"భూక్యా మురళి నాయక్ అంతేకాకుండా మహబూబాబాద్ చుట్టు ఔటర్ రింగ్ రోడ్డు కి కూడా ఎమ్మెల్యే అడగగా దానికి ముఖ్యమంత్రి మరియు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి దానిని కూడా అతిత్వరలో అనుమతులు ఇస్తానని తెలియజేశారు...

# శ్రీ చైతన్య స్కూల్ / కాలేజీ సీజ్





పటాన్ చెరు: జూన్ 13 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో ఉన్న శ్రీచైతన్య జూనియర్ కళాశాల క్యాంపస్ లో అనుమతి లేకుండా పాఠశాల నిర్వహణకు 245 మంది విద్యార్థులకు అడ్మిషన్లు తీసుకున్నందున క్యాంపస్ ను సందర్శించి, పరిశీలించిన ఎంఈఓ నాగేశ్వర నాయక్ క్యాంపస్ పరిశీలన అనంతరం డీఈవో ఆదేశాల మేరకు స్కూల్ ను సీజ్ చేసిన ఎంఈఓ నాగేశ్వర నాయక్.

# బాల్యం నుండే బాధ్యతగా వ్యవహరించేలా పిల్లలను తీర్చిదిద్దాలి: ఎమ్మెల్యే జారే

నివాస్ న్యూస్ ప్రతినిధి



అశ్వారావుపేట: బాల్యం నుండే బాధ్యతగా వ్యవహరించే లా పిల్లలను తీర్చిదిద్దాలని అపుడే ఉత్తమ పౌరులుగా రూపొందుతారు అని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. బాలల హక్కులు – మిషన్ విధివిధానాలు,"అమ్మ మాట అంగన్వాడీ బాట" పేరుతో ఐసీడీఎస్ సిబ్బంది ఆద్వర్యంలో గురువారం నిర్వహించిన అవగాహన ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. మిషన్ సోషల్ వర్కర్ బాబు ముఖ్య వక్తగా పాల్గొని పిల్లల హక్కుల గురించి మిషన్ పని పద్దతులు,పథకం ఎవరికి వర్తిస్తుంది అనే అంశాలను వివరించి అవసరమైన డాక్యుమెంట్ల వివరాలను ఉపాధ్యాయులకు అందజేసారు. సీడీ పీఓ ముత్తమ్మ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల వయస్సు వచ్చిన పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో చేర్చి ప్రీ-స్కూల్ సిలబస్ ప్రకారం విద్యా కార్యక్రమాలు నిర్వహించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు విజయలక్ష్మి,సౌజన్య, పద్మావతీ,రమాదేవి,వరలక్ష్మీ, పోషణ అభియాన్ బీసీ శ్రీకాంత్,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.పిల్లల అభివృద్ధి, ఆరోగ్యం, విద్య విషయంలో అంగన్వాడి కేంద్రాల పాత్ర ఎంతో ప్రాముఖ్య మైనదని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

# రైతు భరోసా కొరకు దరఖాస్తులు స్వీకరణ ప్రారంభం..!

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలంలోని రైతులు 05.06.2025 నాటికి భూములు రిజిస్ట్రేషన్ చేసుకున్న అర్హత కలిగిన రైతులు రైతు భరోసాకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి రమేష్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. భూములు రిజిస్ట్రేషన్ అయినవారు అర్హులుగా గుర్తించి మండలంలో మొత్తము 290 మంది దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరుతున్నట్లు ఆయన తెలిపారు. క్లస్టర్ల వారిగా వివరాలు ఇలా ఉన్నాయి.

# రోగికి ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించిన రమణారావు.




అమలాపురం. నివాస్ న్యూస్ ప్రతినిధి అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలికి అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్ సిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు అందించారు .గుడ్ సీడ్ ఫౌండేషన్, మిరాకిల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న కాకినాడ కు చెందిన గుత్తుర్తి సుగుణ రాణి కి ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించారు.ఆర్థిక ఇబ్బందులతో ఉన్న సుగుణరాణి సమస్యను పలువురు రమణారావు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన రమణారావు శుక్రవారం అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ టీమ్ సభ్యుల ద్వారా సుగుణరాణి కి అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను ఆమె బంధువులు నవీన్ కు అందజేశారు. ఆక్సిజన్ కాన్సం ట్రేటర్ ను అందజేసిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావు కు సుగుణరాణి ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ముత్తాబత్తుల గణేష్, ముత్తాబత్తుల రవి, జల్లి గోపి,జల్లి సురేంద్ర,ఫౌండేషన్ సభ్యులు పరమట రాజేష్,విప్పర్తి రమేష్, బల్లా చినరాజా తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాత వరప్రసాద్ కు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ల ఆధ్వర్యంలో సన్మానం...




కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి :ప్రపంచ రక్త దాన దాతల దినోత్సవము సందర్భంగా కావలి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డాక్టర్ల ఆధ్వర్యంలో బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాదరావుని శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భముగా చిన్ని వరప్రసాదరావు మాట్లాడుతూ దానాల్లో రక్తదానం చాలా గొప్పదని సంవత్సరానికి రెండుసార్లు రక్తదానం క్యాంప్ నిర్వహించి సుమారు 100 యూనిట్ల రక్తం సేకరించి ప్రభుత్వ ఆసుపత్రికి అందజేస్తామని దీని ద్వారా నిరుపేదలకు ఉపయోగపడేలాగా ప్రభుత్వ డాక్టర్లు ఉపయోగిస్తున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.రక్తదానం గురించి బీసీ ఐక్యత భవన్ ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఈ అవార్డు రావడానికి తన వెనుక ఉండి అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ ముందుకు నడిపించిన బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉ రిటి గోవిందుకు,బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్ రావు కు,రైల్వే యూనియన్ నాయకులు ముక్కు మురళికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు.

# శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి సేవలో డిప్యూటి కమిషనర్....



సఖినేటిపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామములో వేంచేసియున్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కాకినాడ డి ఎల్ వి రమేష్ బాబు దర్శించి దర్శించుకొన్నారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం అర్చకస్వాములు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి , ప్రధాన అర్చక శ్రీనివాస కిరణ్ ఆధ్వర్యంలో వేదాశీర్వచనం అందించి, అసిస్టెంట్ కమీషనర్ ఎం కే టి ఎం విప్రసాద్ చేతుల మీదగా శ్రీ స్వామివారి ప్రసాదం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రామలింగ రాజు, పరివేక్షకులు విజయసారది, ఎస్ ఈ లు శ్రీదేవి, కిరణ్, నరసింహా, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 15 వేలు జమ చేయాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్

విజయనగరంనివాస్ న్యూస్ ప్రతినిధి తల్లికి వందనం నిధులను అర్హులందరికీ కోత లేకుండా పూర్తి స్థాయిలో రూ.15వేలను ఖాతాల్లో జమ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి.రాము డిమాండ్ చేశారు. శుక్రవారం తల్లికి వందనం పథకం వెంటనే అమలు చేయాలని, రూ.2 వేలను కోత పెట్టడాన్ని నిరసిస్తూ తోట పాలెంలో ఉన్న కళాశాలలు విద్యార్థులతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మయూరి జంక్షన్ మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు జరిగింది. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాము మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 12 నాటికి పాఠశాలలు తెరిచే నాటికి ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు జమ చేస్తామని విద్యా శాఖ మంత్రి లోకేష్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారన్నారు. పాఠశాలలు ప్రారంభం నాటికి జీఓ 26 ను తీసుకొచ్చి అనేక నిబంధనల పెట్టీ వచ్చే నెల 5 తేదీ నాటికి వేస్తామని చెప్పడం విద్యార్థులను,తల్లి తండ్రులను మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. హాజరు, భూమి, రేషన్ కార్డులు వంటివి నిబంధనలు పెట్టి సచివాలయాల్లో అభ్యర్థులు జాబితా ప్రకటిస్తామని చెప్పి రకరకాలు నిబంధనలు పెట్టడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు.

# పేదోళ్ళ సొంతింటి కల సాకారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- అర్హులను గుర్తించి ఇళ్ళ స్థలాలు కేటాయించండి.
- గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన కాలనీలలో మిగులు స్థలాలను గుర్తించండి.
- హౌసింగ్ మరియు రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.



నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి స్వంత ఇళ్ళులేని నిరుపేదలను గుర్తించి ఇంటి స్థలాలు మంజూరు ఓకే చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. శుక్రవారం నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఆమె నివాసంలో హౌసింగ్ మరియు రెవెన్యూ అధికారులతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. కోవూరు నియోజకవర్గంలో ఇళ్ల స్థలాలు కావాలని దాదాపు 1600 మంది దరఖాస్తులు చేసుకొని ఉన్నారన్నారు. రెవెన్యూ మరియు హౌసింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో అర్హులను గుర్తించి వారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములతో పాటు గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల పేరుతో ఏర్పాటు చేసిన లేఅవుట్లలో మిగిలి ఉన్న ప్లాట్లు గుర్తించి అర్హులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. పేదలకు న్యాయం చేసే దిశగా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇళ్ల పట్టాల పంపిణీ పేరుతో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను అరికట్టాలని ఆమె అధికారులకు సూచించారు. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తెచ్చి పేదల ఇళ్ల స్థలాల కోసం భూసేకరణ చేస్తామన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యాక ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం ద్వారా పేదలకు ఉచితంగా ఇళ్లు కట్టిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్, హౌసింగ్ డిఇ వెంకటేశ్వర్ రెడ్డి మరియు కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన తహసీల్దారులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల మహా సంఘటన సమావేశం

అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి :స్థానిక ఎర్ర వంతెన వద్ద ఆంధ్ర ప్రదేశ్ దివ్యాంగుల మహా సంఘటన సమావేశం నిర్వహించినాము. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ దివ్యంగుల మహా సంఘటన కార్యవర్గ సభ్యులు మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దొడ్డిపట్ల శ్రీనివాస్ విచ్చేశారు. సభాధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల మహా సంఘటన మాజీ ప్రతినిధి నిమ్మకాయ సురేష్ అధ్యక్షతన జరిగింది సమావేశం ముందుగా తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల కోటమీ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మొట్టమొదటిగా దివ్యాంగులకు మూడు వేల రూపాయల నుంచి 6000 పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేయుచున్నాము దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని దివ్యాంగులకు 35 కేజీల బియ్యం అంత్యోదయ కార్డ్స్ ఇవ్వాలని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని రద్దు చేసిన పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని దివ్యాంగులను సకలాంగులను వివాహం చేసుకుంటే ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహ బహుమతిని వెంటనే ఇవ్వాలని కోరుచున్నాము 2016 చట్టం వెంటనే అమలు చేయాలని రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని వివిధ రాజకీయ నాయకులను కోరుచున్నాము ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఉమ్మడి ఉభయగోదావరి జిల్లా దివ్యాంగులకు చైర్మన్ పదవి ఇవ్వాలని కూటమి నాయకులను కోరుచున్నాము ఈ సమావేశంలో చిక్కాల రవిశంకర్ మోటూరి వెంకటేశ్వరరావు సుంకరరాజు తదితరులు పాల్గొన్నారు

# వాటర్ ట్యాంకు ద్వారా త్రాగునీరు సరఫరా




నివాస్ న్యూస్ ప్రతినిధి అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో గల దేవర్లంక లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీ చివరి ప్రాంతాలకు మంచినీరు అందక ప్రజల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు .స్థానికులు ఈ సమస్యనుగ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా మంచినీరు అందించడం జరిగింది. గ్రామపంచాయతీ కార్యదర్శి బిఆదిశంకరంసిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# రూ.55 లక్షలతో వెలమకూర్ పంచాయతీ అభివృద్ధికి కృషి

దేవనకొండ : నివాస్ న్యూస్ ప్రతినిధి దేవనకొండ మండలంలోని వెలమకూరు గ్రామపంచాయతీ పరిధిలోని వెలమకూరు, సింగాపురం, కూకటికొండ గ్రామాల్లో పంచాయతీ, మండల పరిషత్ అభివృద్ధికి, టిడిపి ప్రభుత్వ హయాంలో ఆలూరు నియోజకవర్గం వీరభద్రగౌడ సహకారంతో రూ. 42 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని ఆ గ్రామ సర్పంచ్ భాస్కర్ వెల్లడించారు. జలజీవని క్రింద వెలమకూర్ గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూ. 12 లక్షలతో ఇంటింటి కొళాయి నిర్మాణం, వరిముక్కల మట్టి రహదారికి గ్రావెల్ కింద రూ.5 లక్షలు, మండల పరిషత్ అభివృద్ధి నిధుల ద్వారా రూ. 2 లక్షలతో గ్రామంలోని ఇందిరమ్మ కాలనీకి పైపులైను, సింగాపురం గ్రామంలో చౌడమ్మ దేవాలయానికి గ్రావెల్ రహదారి, వెలమకూరు గ్రామంలో వీరభద్ర గౌడ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ. 10 లక్షలతో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టామన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో గ్రామానికి సరఫరా అయ్యే బండగట్టు నీటి సరఫరాను నిలిపివేశారని, రూ 3 లక్షలతో తిరిగి నీటి సరఫరాను పునరుద్ధరించామన్నారు. కూకటికొండ గ్రామంలో రూ.6 లక్షలు, సింగాపురం గ్రామంలో 5 లక్షల సిసి రోడ్లు నిర్మాణాలను త్వరలో చేపట్టి పూర్తి చేస్తామన్నారు. గ్రామపంచాయతీ నిధుల ద్వారా డ్రైనేజీ కాలువల శుభ్రం, వీధి లైట్లు మంచినీటి సరఫరా ఎప్పటికప్పుడు సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు

# "ఇప్పుడు ఎన్నికలు అయితే..! తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుంది!"

### సుప్రీంకోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు పిట్టా శ్రీనివాసరెడ్డి

నివాస్ న్యూస్ హైదరాబాద్ జూన్ 13

"ఇప్పటికిప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం!" అంటూ సుప్రీంకోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు పిట్టా శ్రీనివాసరెడ్డి గట్టిగా తెలిపారు.

జన్ లోక్ పాల్ నిర్వహించిన తాజా సర్వేలో ప్రజాభిప్రాయం బీజేపీ వైపు మొగ్గు చూపుతుందన్న విషయం స్పష్టమైందని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలకు అపారమైన విశ్వాసం ఉందని, ఈ నమ్మకమే రాబోయే ఎన్నికల్లో ఫలితాల దిశను నిర్ణయించనుందని విశదీకరించారు.

గత ఫలితాలపై విశ్లేషణ:

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ రాష్ట్ర నాయకత్వం కృషితో 8 అసెంబ్లీ స్థానాలు, 4 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించగలిగిందని ఆయన గుర్తు చేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఇతర ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిసి మెలిసి పనిచేయడంతో పార్టీ స్థిరంగా ఎదుగుతున్నదని అభిప్రాయపడ్డారు.

"కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీ ఎదుగుతోంది"

రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి తీసుకుంటున్న త్యాగం, కృషి, పట్టుదల పార్టీ అభివృద్ధికి దిక్సూచి అయినట్టు పిట్టా శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

"ఆయన అందరితో సమన్వయం పాటిస్తూ, అజాత శత్రువుగా, సహనంగా పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారు. ఢిల్లీ పెద్దల ఆదేశాలను సమర్థంగా అమలు చేస్తూ, రాష్ట్రంలో బీజేపీ హైకమాండ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు," అని చెప్పారు.

అన్ని ప్రాంతాల నాయకులను కలుపుకునే నైపుణ్యం కిషన్ రెడ్డికి ఉందని, ఆయన సేవలకు గుర్తింపుగా హైకమాండ్ నుంచి భవిష్యత్తులో మరిన్ని కీలక బాధ్యతలు అప్పగించబడే అవకాశం ఉందని వెల్లడించారు.

"బీజేపీ గ్రాఫ్ పెరుగుతోంది – గణాంకాలు సాక్ష్యం"

తెలంగాణలో బీజేపీ ఓటింగ్ శాతం గణనీయంగా పెరుగుతున్నదని, రాజకీయ సమీకరణాలు పూర్తిగా



మారిపోతున్నాయని గణాంకాలు చెబుతున్నాయని ఆయన తెలిపారు. మోదీ మాంత్రిక నాయకత్వం, కిషన్ రెడ్డి ప్రాముఖ్యత, ప్రజలలో విసుగు చెందిన ప్రాంతీయ పార్టీలు – ఇవన్నీ కలసి బీజేపీకి అనుకూల వాతావరణాన్ని తీసుకువచ్చాయని వివరించారు.

ముఖ్యాంశాలు:

- ఇప్పట్లో ఎన్నికలు వస్తే బీజేపీకి స్పష్టమైన ఆధిక్యం
- ప్రజల్లో మోదీ పట్ల విశ్వాసం
- కిషన్ రెడ్డి అజాతశత్రువు లాంటి నాయకత్వం
- హైకమాండ్ పట్ల విధేయతతో రాష్ట్రంలో బలపడుతున్న పార్టీ
- గణాంకాల ప్రకారం ఓటింగ్ శాతం పెరుగుదల
- బీజేపీకి భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు

# నియోజకవర్గంలో సుపరి పాలనే లక్ష్యం.

### "ప్రజావేదిక "లో శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు.
### రేషన్ కార్డులు,ఇళ్ల స్థలాల మంజూరు కోసం 68 అర్జీల స్వీకరణ.





నరసరావుపేట, నివాస్ న్యూస్ ప్రతినిధి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలోహౌహౌసమగ్ర సంక్షేమం, మెరుగైన పాలనె లక్ష్యంగా"ప్రజావేదిక"( ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం/ పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని శాసనసభ్యులు డాక్టర్. చదలవాడ అరవిందబాబు అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలోప్రజా వేదికలో అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అరవింద్ బాబు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కార కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహిస్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రజల వ్యక్తిగత, సామాజిక పరమైనహౌహౌఅపరిష్కృత సమస్యలు పరిష్కరించేందుకు

ప్రత్యేక చొరవ చూపుతున్నామన్నారు. కార్యక్రమంలో ప్రజల నుంచి 68హౌహౌఅర్జీలను స్వీకరించారు.రేషన్ కార్డులు,నూతన గృహాలు, ఇండ్ల స్థలాల మంజూరు కొరకు ప్రజలు అర్జీలు అందించారు.నియోజకవర్గ, మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దశాబ్దాలుగా ఉన్న సమస్యకు పరిష్కారం.

### దుర్గంధ భరితమైన డంపింగ్ యార్డ్ కు మోక్షం.
### శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు.
### స్వచ్ఛ నరసరావుపేట దిశగా అడుగులు.
### డంపింగ్ యార్డ్ లో బయో రెమిడేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, కమిషనర్ యశ్వంతరావు







నరసరావుపేట ,నివాస్ న్యూస్ ప్రతినిధి దశాబ్దాలుగా ఉన్న దుర్గంత భరితమైన డంపింగ్ యార్డ్ ల సమస్యకు మోక్షం కలగనుందని, స్వచ్ఛ నరసరావుపేట దిశగా అడుగులు వేస్తున్నామని శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరు బైపాస్ రోడ్ లోని డంపింగ్ యార్డ్ లో( బయో రెమిడీషన్) కాలుష్య రహిత వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ యశ్వంతరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు అరవిందబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మున్సిపల్ శాఖామాత్యులు నారాయణ ఆధ్వర్యంలో ప్రతి మున్సిపాలిటీ స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రంగా ఉండేందుకు కృషి చేస్తున్నారన్నారు. డంపింగ్ యార్డ్ చుట్టూ నివాసితులు పడుతున్న ఇబ్బందులకు స్వస్తి పలుకుతున్నామన్నారు. లక్ష మెట్రిక్ టన్నులకు పైగా ఉన్న ఇక్కడ వ్యర్థాలను బయో రెమిడేషన్ ద్వారా వేరు చేసి వర్మీ కంపోస్ట్ గాను, మిగిలిన వ్యర్థాలను జిందాల్ కు తరలించి విద్యుత్ ఉత్పత్తిగాను ఉపయోగించుకునే అవకాశం ఉందని వివరించారు. అక్టోబర్ రెండో తేదీ నాటికి ప్రభుత్వ ఆదేశాల మేరకు డంపింగ్ యార్డ్ స్థలాలు ఖాళీ చేయాలని సదర్ కాంట్రాక్టర్ ను ఆయన ఆదేశించారు. విజయవాడ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. మున్సిపల్ కమిషనర్ యశ్వంతరావు మాట్లాడుతూ గుంటూరు బైపాస్ రోడ్ లోని 9.5 ఎకరాల విస్తీర్ణంలో 1.09,916 మెట్రిక్ టన్నుల వ్యర్ధాలు దీర్ఘకాలికంగా పేరుకుపోయి ఉన్నాయన్నారు. ఈ వ్యర్ధాల నిర్వహణ ద్వారా కాలుష్య రహిత వాతావరణం ఏర్పడుతుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వాసిరెడ్డి రవి, ఏఎంసీ చైర్మన్ పునాటి శ్రీనివాసరావు, బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి విజయకుమార్, స్థానిక కూటమి నాయకులు, మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# పేర్ని నాని పాపం పండింది - ఇక వదిలేది లేదు: మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి 'పేర్ని నాని పాపం పండింది ఇక వదిలేది లేదని' ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. గత 5 ఏళ్లు ప్రజల్ని పీక్కుతిని నేడు ఏమీ ఎరగనట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2023లో బదిలీ అయిన తహశీల్దార్ 2024లో పట్టాలెలా ఇచ్చారని మంత్రి ప్రశ్నించారు. పేదలపై ప్రేముంటే 6400 టిడ్కో ఇళ్లు ఎందుకు పక్కన పెట్టారని నిలదీశారు. సీఆర్‌జెడ్ భూముల్లో పట్టాలివ్వడాన్ని కోర్టులే తప్పుబట్టాయని గుర్తు చేసారు. 2006లో బందరు పోర్టుని అమ్మేసేందుకు ప్రయత్నించిన నీచుడు పేర్ని నాని అని మంత్రి కొల్లు ధ్వజమెత్తారు.

పేర్ని నాని సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లిందని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. తప్పు చేసినోడిని చట్టం వదిలిపెట్టదని స్పష్టం చేశారు. తప్పు చేసి బురద జల్లే ప్రయత్నం సిగ్గుచేటని మండిపడ్డారు. 8000 బియ్యం బస్తాలు బొక్కి బుకాయించడం హేయమని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రజలు పేర్ని నానిని అవినీతి పరుడులా చూస్తున్నారని విమర్శించారు. ఇళ్ల స్థలాల పేరుతో అధిక ధరలకు కొనుగోలు చేయించి కమిషన్లు దండుకున్నారని మంత్రి ఆరోపించారు.

నియోజవర్గానికి పట్టిన శని: మెడికల్ కాలేజీ భూ కొనుగోలులో రూ.8 కోట్ల అక్రమాలను కాగ్ నివేదించిందని మంత్రి కొల్లు అన్నారు. ప్రజల పోరాటంతో బందరు పోర్టుని సాధించుకున్నామని, గత ఐదేళ్లు బందరు పోర్టుని ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. 2026 నాటికి పోర్టును కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందని స్పష్టం చేసారు. బందరుని పర్యాటకం, క్రీడా కేంద్రంగా మార్చేలా చర్యలు చేబడుతున్నామని వెల్లడించారు. నియోజవర్గానికి పట్టిన అతిపెద్ద శని గ్రహం పేర్ని నాని అని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు.

ప్రజల పోరాటంతో బందర్ పోర్టును సాధించుకున్నాం. ఇక నుంచి బందర్‌ను పర్యాటక, క్రీడా కేంద్రంగా మార్చేలా చర్యలు తీసుకుంటాం. అలానే పేర్ని నాని పాపం పండింది. ఇక వదిలేది లేదు. 2023లో బదిలీ అయిన తహసీల్దార్ 2024లో



పట్టాలు ఎలా ఇచ్చారు. సీఆర్‌జెడ్ భూముల్లో పట్టాలివ్వడాన్ని కోర్టులే తప్పుబట్టాయి. – కొల్లు రవీంద్ర, మంత్రి

హఠాత్తుగా కార్యకర్తల సమావేశం: బందరులో నకిలీ పట్టాల పంపిణీ వ్యవహారంలో వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని, పేర్ని కిట్టుపై పోలీసులు క్రిమినల్ కేసుల నమోదుకు సిద్ధం అవుతున్న తరుణంలో అనుహ్యంగా పేర్ని నాని గురువారం మచిలీపట్నంలో వైఎస్సార్సీపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కేసు నమోదవుతుందన్న సమచారంతో పేర్ని నాని హైకోర్టును ఆశ్రయించారు. నకిలీ పట్టాల పంపిణీలో తన ప్రమేయం గానీ, తన కొడుకు ప్రమేయం గానీ లేదని హైకోర్టులో పేర్ని నాని ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో పేర్ని నాని హఠాత్తుగా కార్యకర్తల సమావేశం నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఏపీ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు నూతన నిబంధన

అమరావతి,నివాస్ న్యూస్ ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ/ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. 2025 మే 31 నాటికి ఒకే సచివాలయంలో ఐదేళ్లు పూర్తి చేసిన ఉద్యోగులకు బదిలీ తప్పనిసరిగా చేసినట్టు ప్రకటించింది. అలాగే సొంత మండలంలో పోస్టింగ్ ఇవ్వకూడదని, బదిలీ అయిన ఉద్యోగుల వివరాలను జులై 10లోగా హెచ్‌ఆర్ఎంఎస్ పోర్టల్ లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. ఒకవేళ బదిలీల తర్వాత కూడా సచివాలయాల్లో ఉద్యోగులు ఎక్కువగా ఉంటే, వారిని ప్రస్తుతం ఉన్నచోటే కొనసాగిస్తారు. దీనికి సంబంధించిన పూర్తి అధికారాలను కలెక్టర్లకు అప్పగించింది. ఈ ప్రక్రియను ఈ నెల 30లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం కలెక్టర్లకు సూచించింది.

కారుణ్య నియామకాల

కొన్ని ప్రత్యేక వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది. అంధులు, మానసిక వికలాంగులైన పిల్లల తల్లిదండ్రులు, 40 శాతానికి పైగా అంగవైకల్యం ఉన్నవారు, క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, న్యూరో సర్జరీ, కిడ్నీ మార్పిడి చేయించుకున్నవారు, గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకు పైగా పనిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. వీరితో పాటుగా కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు




పొందిన వారికి కూడా ప్రాధాన్యం ఇస్తారు. ఒకవేళ భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులైతే కనుక వారిని వీలైనంత వరకు దగ్గర ప్రాంతాలకు బదిలీ చేయాలని సూచించారు. వీరందరి బదిలీలను రిక్వెస్ట్ ట్రాన్స్‌ఫర్లుగా పరిగణిస్తారు.

స్థానంలోకి వేరొకరు

ఈ మేరకు వారందరికి ట్రావెల్ అలవెన్స్ కూడా ఇస్తారు. ఐటీడీఏ ప్రాంతాల్లో మొదట ఖాళీలను నింపాలని, వెనుకబడిన ప్రాంతాల్లో ఖాళీల భర్తీకి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది. ఐటీడీఏ ప్రాంతాల నుంచి బదిలీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. బదిలీ అయిన వారి స్థానంలోకి వేరొకరు వచ్చి చేరాకే వారిని రిలీవ్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల హేతుబద్ధీకరణ, బదిలీలను ఒకేసారి చేస్తోంది. ఈ బదిలీలను హేతుబద్ధీకరణకు సంబంధించిన జీవోలను అనుసరించి చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వం సూచనలు చేసింది.

బదిలీల ప్రక్రియ

ఇప్పటికే ప్రభుత్వం జనాభా ప్రకారం గ్రామ, వార్డు సచివాలయాలను కొన్ని కేటగిరీలుగా విభజించింది. ' 'ఏ' కేటగిరి సచివాలయాల్లో ఆరుగురు, 'బీ' కేటగిరిలో ఏడుగురు, 'సీ' కేటగిరిలో ఎనిమిది మంది ఉద్యోగులను ఉంచాలి' అని నిర్ణయించింది. ఈ మేరకు బదిలీల్లో ఈ మార్గదర్శకాలను కలెక్టర్లు పాటించనున్నారు. ఒకవేళ హేతుబద్ధీకరణ, బదిలీల ప్రక్రియ తర్వాత సచివాలయాల్లో మిగిలిన ఉద్యోగులను ఇతర ప్రభుత్వ శాఖలకు డిప్యుటేషన్లపై పంపాలని నిర్ణయించారు. గత ప్రభుత్వం ఒక్కో గ్రామ, వార్డు సచివాలయంలో 8 నుంచి 12 మంది వరకు ఉద్యోగులను నియమించిన సంగతి తెలిసిందే.

# తల్లికి వందనంపై వైసీపీ తప్పుడు ప్రచారం మానాలి. లేదంటే..: లోకేష్

అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి 'తల్లికి వందనంలో రూ. 13 వేలు ఇచ్చి రూ. 2 వేలు నా ఖాతాలో పడ్డాయన్న వైసీపీ నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవు' అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్. 'వైసీపీ ప్రచారం చేస్తున్నట్టుగా రూ. 2 వేలు నా ఖాతాలో పడినట్లు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి ప్రకటన ఉపసంహరించుకోవాలి. అలా చేయకుంటే వారిపై చట్ట ప్రకారం ముందుకెళ్తా. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి భరించేది లేదు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదు'. అని లోకేష్ వైసీపీ దుష్ప్రచార మూకల్ని హెచ్చరించారు.

అటు, ఉపాధ్యాయుల బదిలీలు సోమవారం కల్లా పూర్తి చేస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. 'అందరి ఆమోదంతో అద్భుతమైన సంస్కరణలు తీసుకువచ్చాం. 'ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్' దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలువుతాం. ప్రజలందరూ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి. తల్లికి వందనం అర్హులు ఎంత మంది ఉంటే అంత మందికీ లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వం 42 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి ఇచ్చింది. కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు పథకాన్ని వర్తింప చేస్తున్నాం. అర్హులు ఇంకా ఉన్నా ఇస్తాం'. అని లోకేష్ తెలిపారు.

గత ప్రభుత్వం కంటే రూ.3,405 కోట్లు అదనంగా తల్లికి వందనం నిధులు ఖర్చుచేస్తున్నామని చెప్పిన లోకేష్.. 'ఇప్పటి వరకూ 18.55 లక్షల మంది లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయి. 9,600 పాఠశాలల్లో ఒక తరగతికి ఒక ఉ




పాధ్యాయుడు విధానం పెంచాం. గత ప్రభుత్వంలో కేవలం 1,200 పాఠశాలల్లో మాత్రమే ఈ విధానం అమలైంది. సాంకేతిక సమస్యలతో నిధులు జమ కాకపోతే వాట్సాప్ కంప్లెయింట్ ద్వారా దానిని పరిష్కరిస్తాం. 2 శాతం మంది తల్లుల అకౌంట్స్ ఇనాక్టివ్‌లో ఉన్నాయి. వారిని మెసేజ్ ద్వారా అప్రమత్తం చేశాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర ద్వారా పిల్లలకు స్కూల్ కిట్ అందచేత చేపట్టాం'. అని లోకేష్ వెల్లడించారు. ప్రభుత్వ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం సన్నబియ్యంతో పెడుతున్నామని లోకేష్ ఈ సందర్భంగా తెలియచేశారు.

# తిరుమల కొండపైకి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం?

తిరుపతి,నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులను కొండ కిందనే ప్రయివేట్ వాహనదారులు నిలువు దోపిడీ చేస్తున్నారనే ఫిర్యాదులు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ దోపిడీని అరికట్టేందుకు టీటీడీ ఈవో శ్యామలరావు కీలక నిర్ణయం తీసుకున్నారు. భక్తులు ఒక చోట నుంచి మరొక చోటకి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించనున్నారు. భక్తుల సౌకర్యం కోసం టీటీడీ ఈవో శ్యామలరావు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తిరుమలలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం , దేశవ్యాప్తంగా ఉన్న టీటీడీ ఆలయాల నిర్వహణకు ప్రత్యేక విభాగం ఏర్పాటు, ఉద్యోగులకు వీఆర్ఎస్ ఆప్షన్, అత్యాధునిక స్కానర్లతో తనిఖీలు, నాణ్యమైన అన్నప్రసాదం పంపిణీ వంటి అంశాలను ప్రస్తావించారు. ప్రైవేట్ వాహనాల ఛార్జీల దోపిడీని అరికట్టడానికి, భక్తులకు మెరుగైన సేవలు అందించడానికి ఈ నిర్ణయాలు తీసుకున్నామన్నారు.

తిరుమలపై డ్రోన్లు

తిరుమలలో ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం అమలు చేస్తామన్నారు. ప్రైవేట్ వాహనదారులు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. తిరుపతి–తిరుమల మధ్య తిరిగే బస్సులు తిరుమలలోని ముఖ్య ప్రాంతాలకూ వెళ్లేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సేవలను ఉచితంగా అందించడానికి ఆర్టీసీ అధికారులు ఓకే చెప్పారని, మొదటి దశలో దాదాపు 150 బస్సులు



అందుబాటులోకి వస్తాయి అన్నారు. అలిపిరి లో చెక్ పాయింట్‌ను అభివృద్ధి చేస్తున్నామని, జీఎంఆర్ సంస్థకు చెందిన బృందం పరిశీలన చేసిందన్నారు. అక్కడ ఆధునిక కెమెరాలు, స్కానర్లు ఏర్పాటు చేసి తనిఖీల్లో వేచి ఉండే సమయాన్ని తగ్గిస్తామన్నారు. అంతేకాదు ఇకపై తిరుమలపై డ్రోన్లు ఎగరకుండా యాంటీ డ్రోన్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

నిర్వహణ కోసం

టీటీడీకి దేశవ్యాప్తంగా 61 ఆలయాలు, ఆస్తులు ఉన్నాయి. వాటి నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ మేరకు దీనికి అనుగుణంగా అధికారులను కూడా నియమిస్తారు. టీటీడీలో పనిచేస్తున్న 21 మంది ఇతర మతాల ఉద్యోగులకు వీఆర్ఎస్ ఇచ్చే అవకాశం ఉందని, వారు అంగీకరించకపోతే కోర్టుకు నివేదిస్తామన్నారు. కోర్టు ఆదేశాల ప్రకారం నిర్ణయాలు తీసుకుంటామన్నారు. భక్తులకు భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలు అందిస్తామన్నారు. గతంలో కంటే ఇప్పుడు తిరుమల శ్రీవారి భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదం అందిస్తున్నామన్నారు.

సీసీ కెమెరాలు

ఈ విషయంలో భక్తులు కూడా సంతోషంగా ఉన్నారని, ఆహార భద్రత ప్రమాణాల సంస్థ నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం ముడి పదార్థాలను మాత్రమే అన్నప్రసాదం తయారీకి ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. తిరుమలకు వచ్చే ఘాట్ రోడ్లలో సౌర విద్యుత్తుతో పనిచేసే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు టీటీడీ ఈవో జె శ్యామలరావు. టీటీడీ కి సంబంధించిన ఆస్తులు, వ్యవసాయ భూముల పరిరక్షణ కోసం టీటీడీ డిప్యూటీ ఈవో స్థాయి అధికారి పర్యవేక్షణ చేస్తారన్నారు.

చాట్‌బాట్

ఆధార్ అథెంటికేషన్ వ్యవస్థతో దళారులను అరికడతామన్నారు. అలాగే త్వరలో కియోస్కుల ద్వారా లడ్డూలకు రసీదులు, భక్తుల సందేహాలు తీర్చడానికి చాట్‌బాట్‌ను ప్రవేశపెడతామన్నారు. 'రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ లో పలు సేవలు అందిస్తున్నట్లుగానే, టీటీడీకి సంబంధించి స్లాటెడ్ సర్వదర్శనం, సర్వదర్శనం, శ్రీవాణి టిక్కెట్లపై దర్శనానికి పట్టే సమయాన్ని, గదుల రీఫండ్ వివరాలను భక్తులు వాట్సప్‌లో తెలుసుకోవచ్చు' అన్నారు.

# కొమ్మినేని బెయిల్ పై స్పందించిన వైఎస్ జగన్

అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యల కేసులో సీనియర్ జర్నలిస్టు, సాక్షి ఛానల్ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఈ తీర్పు నేపథ్యంలో వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తన స్పందనను అధికారికంగా వెల్లడించారు. "సత్యమేవ జయతే" అంటూ ట్వీట్ చేసిన ఆయన, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని తీవ్రంగా దుయ్యబట్టారు.

చంద్రబాబు తీరుపై జగన్ ఆగ్రహం

సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు గారిని వెంటనే విడుదల చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబు గారికి పెద్ద చెంపపెట్టు. నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు న్యాయస్థానం గట్టిగా బుద్ధిచెప్పింది. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు ఈ అరెస్టు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం.

అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు కుట్ర

అమరావతి నిర్మాణంలో చోటు చేసుకున్న వేల కోట్ల అవినీతి, పాలన వైఫల్యాలు, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబుగారు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేని గారికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు.

రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం, ఆస్తుల ధ్వంసం

ఈ కేసును రాజకీయ ప్రయోజనాలకు వాడుకున్న చంద్రబాబు, తమ ముఠాలతో రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను,



ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు.

"యాంకర్‌కి వ్యాఖ్యలతో సంబంధమే లేదు"

చంద్రబాబుగారు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైసీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోంది. యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేని గారికి విశ్లేషకుడి వ్యాఖ్యలతో ఏం సంబంధం అంటూ? ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసింది, ఎండగట్టింది. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీకరణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు కావు సత్యమేవ జయతే అంటూ జగన్ పేర్కొన్నారు. ఈ తీర్పు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అక్రమ అరెస్టుల అంశం దేశం మొత్తం దృష్టికి వెళ్లిందని జగన్ వ్యాఖ్యానించారు.

# లై డిటెక్టర్ టెస్టుకు నేను సిద్ధం, సీఎం రేవంత్ సిద్ధమేనా ? : కేటీఆర్

హైదరాబాద్, నివాస్ న్యూస్ ప్రతినిధి ఫార్ములా–ఈ కేసులో దర్యాప్తు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ సందర్భంగా తీవ్ర వ్యాఖ్యలతో ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. "అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, ప్రభుత్వాన్ని నడపడం చేతకాని జోకర్ ముఖ్యమంత్రి, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రతిరోజూ పూటకో వేషం వేస్తున్నాడు. పనికిరాని డ్రామాలు చేస్తూ కుట్రలు పన్నుతున్నాడు. కానీ ఈ చిల్లర చేష్టలతో మమ్మల్ని అడ్డుకోలేరు. తెలంగాణ ప్రజల గొంతుకై మేము పోరాడుతూనే ఉంటాం," అని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం బ్యాంకు ద్వారా పంపిన రూ.44 కోట్లు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ ఖాతాలోనే ఉన్నప్పటికీ, వాటిని వెనక్కి రప్పించలేని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు పంపినట్టు విమర్శించారు. చట్టాలను గౌరవించే పౌరుడిగా వచ్చే సోమవారం (జూన్ 16న) ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరయ్యి, అన్నివిధాల సహకరిస్తానని స్పష్టం చేశారు. అయితే, పదేళ్ల క్రితం నోటుకు ఓటు కేసులో నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ సీఎం రేవంత్ రెడ్డి కేసు ఇప్పటికీ ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉందని గుర్తు చేశారు. "ఇద్దరిపై ఏసీబీ కేసులున్న



నేపథ్యంలో నిజమైన దోషుడు ఎవరో, నిర్దోషుడు ఎవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లైవ్ టెలివిజన్ ద్వారా లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధమా సీఎం రేవంత్?" అని సూటిగా ప్రశ్నించారు. ఓవైపు ఖజానా ఖాళీ అని నిస్సిగ్గుగా రాష్ట్ర అసమర్థతను ఒప్పుకుంటున్న ముఖ్యమంత్రి, ఇప్పుడు దర్యాప్తుల పేరుతో ప్రజా ధనాన్ని వృధా చేయవద్దని, వెంటనే లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధం కావాలని కేటీఆర్ సవాలు విసిరారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని నిలువరించాలి.

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్

కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులు దోపిడీని నిలువరించి ,తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు జరిగిన పత్రిక విలేకరుసమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులు తక్షణమే ప్రైవేట్ విద్యా సంస్థలు జరుగుతున్న దోపిడీ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్కూల్ ఫీజు కాకుండానే బుక్స్ పేరుతో యూనిఫామ్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పండగలకు ,స్కూల్ ఫేర్వెల్ ఫంక్షన్లకు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నిర్ణయానికి స్కూల్ యాజమాన్యం, తల్లిదండ్రులు, స్థానిక విద్యాశాఖ అధికారులతో గవర్నింగ్ బాడీ నియమించి ఫీజులను నిర్ణయించాలని ఆ ఫీజులను స్కూలు నోటీసు బోర్డులో డిస్ ప్లే చేయాలని ఉన్నప్పటికీ అది ఎక్కడ అమలు కావడం లేదని అన్నారు. కనీసం స్కూల్ రీఓపెనింగ్‌అప్పుడు విద్యాశాఖ అధికారులు కనీసం ప్రైవేటు విద్యా సంస్థలని పర్యవేక్షించడం కానీ, ఎంత ఫీజులు వసూలు చేస్తున్నారని కానీ, బుక్స్ యూనిఫామ్ పేరుతో అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారు




అని కానీ పరిశీలించిన దాఖలాలు లేవని మండిపడ్డారు. బుక్స్ పేరుతో యూనిఫామ్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి డబ్బులు వసూలు చేయకూడదని చట్టం ఉన్న ఆచరణలో మాత్రం అమలు కావడంలేదని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు టెక్నో,ఈ టెక్నో,ఐఐటి, ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ, ఒలింపియాడ్, తదితర పేర్లతో తల్లిదండ్రులను మోసం చేస్తూ అధిక మొత్తంలో ఫీజులు దండుకుంటున్నారని తెలిపారు. స్కూల్ పేరు ముందు ఎటువంటి పేర్లు యాడ్ చేయకూడదని చట్టం ఉన్నా కూడా ప్రైవేట్ విద్యా సంస్థలు వాటినే ధిక్కరించి రకరకాల పేర్లతోటి తల్లిదండ్రులను మోసం చేస్తూ అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేసి వారిపైఆర్థిక భారాన్ని మోపుతున్నారనిఅన్నారు. విలేకరులకు, సామాజిక కార్యకర్తలకు, సామాజిక సేవా కార్యకర్తలకు, స్వచ్ఛంద సంస్థలకార్యకర్తలకు,ఫీజురాయితీ ఇవ్వమని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ అవి కూడా ఎక్కడా అమలు అవుతున్న పరిస్థితి లేదన్నార

# కాటూరి హాస్పటల్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంప్ నిర్వహించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా అమరావతిలో నిర్వహించిన మెడికల్ క్యాంపు,రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కాటూరి హాస్పటల్ సౌజన్యంతో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసిన వైద్యులు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్న ఎమ్మెల్యే.పేద ప్రజలు ఆరోగ్యంతో కోసం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు చెప్పిన ఎమ్మెల్యే.అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, మంత్రి లోకేష్ పనిచేస్తున్నారన్న ఎమ్మెల్యే రాష్ట్ర అభివృద్ధికి పునాది వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని పనిచేస్తాయిలో నిలబెట్టేలా కృషి చేస్తారని నమ్మకం ప్రజల్లో ఉందన్న ఎమ్మెల్యే పెదకూరపాడు నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చేసేలాప్రణాళికలు సిద్ధం చేశామన్న ఎమ్మెల్యే

# పేదోళ్ల సొంతింటి కల సాకారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- అర్హులను గుర్తించి ఇళ్ల స్థలాలు కేటాయించండి.
- గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన కాలనీలలో మిగులు స్థలాలను గుర్తించండి.
- హౌసింగ్ మరియు రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి స్వంత ఇళ్ళులేని నిరుపేదలను గుర్తించి ఇంటి స్థలాలు మంజూరు చేయాలన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఆమె నివాసంలో హౌసింగ్ మరియు రెవెన్యూ అధికారులతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. కోవూరు నియోజకవర్గంలో ఇళ్ల స్థలాలు కావాలని దాదాపు 1600 మంది దరఖాస్తులు చేసుకొని ఉన్నారన్నారు. రెవెన్యూ మరియు హౌసింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో అర్హులను గుర్తించి వారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములతో పాటు గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల పేరుతో ఏర్పాటు చేసిన లేఅవుట్లలో మిగిలి ఉన్న ప్లాట్లు గుర్తించి అర్హులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. పేదలకు న్యాయం చేసే దిశగా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇళ్ల పట్టాల పంపిణీ పేరుతో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను అరికట్టాలని ఆమె అధికారులకు సూచించారు. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తెచ్చి పేదల ఇళ్ల స్థలాల కోసం భూసేకరణ చేస్తామన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యాక ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం ద్వారా పేదలకు ఉచితంగా ఇళ్లు కట్టిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్



వేణుగోపాల్, హౌసింగ్ డిఇ వెంకటేశ్వర్ రెడ్డి మరియు కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన తహసీల్దారులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ప్రజలు ర్యాంపుల్లో పట్టాలు కట్టే కూలీలుగానే ఉండిపోవాలా

**రైజింగ్ రెడ్ల కాంట్రాక్టర్స్ కాలుమీద కాలేసుకుని కూర్చుంటే - ర్యాంపులకు యజమానులైన సొసైటీ ఆదివాసీలు ఎండలో**

**జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీఓ చర్ల మండలంలో పర్యటించాలి**

**గోదారమ్మ సాక్షిగా సమాధి అవుతున్న ఆదివాసీ చట్టాలను కాపాడాలి**

**ఆదివాసి యువత మేలుకోవాలి**

**ఇరప. రాజు,ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్...**



చర్ల.నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 13, ఆదివాసీ ప్రజలు ఇసుక లారీలకు పట్టాలు కట్టి కోట్లు కూడబెడుతున్నారని ఇక జీవితాంతం అదే పని చేసుకుంటే కోట్లు సంపాదించొచ్చనే విధంగా కొందరు ప్రచారం చెయ్యడం అత్యంత దౌర్భాగ్యమని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు ఇందులో భాగంగా శుక్రవారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేశారు ఓ వైపు ఇసుకర్యాంప్ ల పేరిట ఆదివాసీ చట్టాలను భూ స్థాపితం చేశారని మండిపడ్డారు కనీసం ఏ ఒక్క ఇసుక ర్యాంపు ఏర్పాటుకు పెసాగ్రామసభనిర్వహించలేదని ఇది సాధారణ విషయమేమీ కాదని ఆదివాసీ ప్రజలు ఇది గ్రహించాలని కోరారు ఈ విషయాన్ని ఏ పేపర్,ఏ టీవీ చానెల్లు ప్రచారం చెయ్యవని ఎందుకంటే ఇది ఆదివాసీ ప్రజల సమస్యని అన్నారు తాత్కాలిక తాయిలాల కోసం ఆశపడి రైజింగ్ కాంట్రాక్టర్లకు తొత్తులుగా మారితే ఏజెన్సీలో మన బ్రతుకే ప్రశ్నార్థకంగా మారుతోందని ఇది ప్రతి ఆదివాసీ పౌరులు అర్థం చేసుకోవాలని కోరారు గడిచిన 5 సంవత్సరాలుగా ఏజెన్సీ చట్టాలు క్రమక్రమంగాపట్టుకోల్పోతున్నాయని ఇది మనం అప్రమత్తంగా ఉండాల్సినసమయమన్నారుఎస్టీ నియోజకవర్గమని మనం ఏరికోరి ఆదివాసీప్రజాప్రతినిధినిగెలిపించుకుంటే సదరు ప్రజా ప్రతినిధులు మన గొంతు వినిపించకుండా రెడ్లు,రావుల ప్రభుత్వంలో తల ఊపే పావులుగా మారారనిఆరోపించారు ఏజెన్సీలో స్వయం పాలన మన హక్కని కానీ మనంమన ఉనికినేకోల్పోతున్నామని దీనికి కారణం మనం ఇసుక ర్యాంపుల్లో పెట్టుబడి అంటూ వచ్చే బడాబాబులకు వారిచ్చే కొద్దిపాటి పైసలకు తలొగ్గడమేనని అన్నారు మనమే ర్యాంపులు నడపాలని నిర్ణయించుకుంటే దానికి ప్రభుత్వాలు స్థానిక ఐటిడిఏ ద్వారా నిధులు మంజూరు చేయాలని అది మన హక్కు వారి బాధ్యత అని గుర్తు చేశారు ఇప్పటికి మించిపోయింది ఏమి లేదని ప్రతి ఒక్కరు మేల్కోవాలని లేదంటే ఈ ఏజెన్సీ ప్రాంతంలో ఒకప్పుడు ఆదివాసీ చట్టాలు ఉండేవారని చెప్పుకునే రోజులు వస్తాయని అన్నారు ఏజెన్సీ పరిధిలో ఆదివాసి యువత మేలుకొని ఆదివాసి చట్టాలపై అవగాహన పెంచుకొని ఆదివాసీలకు జరిగే అన్యాయంపై పోరాడాలన్నారు

# ఎమ్మెల్యే వేగుళ్ళను సత్కరించిన శెట్టిబలిజ సంఘం నాయకులు

మండపేట(కోనసీమ) : నివాస్ న్యూస్ ప్రతినిధి మండపేట 13వ వార్డులో శెట్టిబలిజ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మున్సిపల్ నిధులు రూ.36 లక్షలు మంజూరు చేయించటం పట్ల ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుకు శెట్టిబలిజ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళకు పుష్పగుచ్ఛం అందజేసి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. మాజి మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్ చైర్మన్‌గా ఉండగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.20 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం దీన్ని రద్దు చేసినట్లు తెలిపారు. పిల్లి సుభాష్ చంద్రబోస్ రూ.30 లక్షలు కేటాయిస్తే వైసీపీ నాయకులు ఆ నిధులను క్యాన్సిల్ చేశారన్నారు. తమ కోరిక మేరకు ఎమ్మెల్యే వేగుళ్ళ చొరవతో మరలా శెట్టిబలిజ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు శాంక్షన్ చేసినట్లు తెలిపారు.

# అలా చూడటం చాలా తప్పంటున్న సంయుక్త మీనన్!



గ్లామర్ షో అంటే.. చిట్టి పొట్టి దుస్తులను ధరించడమే అని నమ్మేవారు ఎందరో ఉన్నారు. కానీ గ్లామర్ ను డ్రెస్ తో కనెక్ట్ చేసి చూడటం చాలా తప్పంటోంది సంయుక్త మీనన్. మలయాళంకు చెందిన ఈ ముద్దుగుమ్మ.. 2016 లో 'పాప్ కార్న్' అనే మూవీతో సినీ కెరీర్ ను ప్రారంభించింది. ఆ తర్వాత మలయాళంలో వరుస సినిమాలు చేస్తూ తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ బ్యూటీ.. 'భీమ్లా నాయక్'తో టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో సాగర్ కె.చంద్ర ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. ఇందులో రానా భార్య పాత్రను పోషించిన సంయుక్త.. తనదైన నటనతో మంచి మార్కులు వేయించుకుంది. ఇక త్వరలోనే ఈ అమ్మడు 'బింబిసార'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధం అవుతోంది. ఇందులో నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తే.. మల్లిడి వశిష్ట దర్శకత్వం వహించాడు. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్పై హరికృష్ణ నిర్మించిన ఈ సినిమాలో కేథరిన్ థ్రెసా సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటించారు. మగధ రాజ్యాధిపతి అయిన బింబిసారుడు జీవితం ఆధారంగా ఈ మూవీని రూపొందించారు. ఇందులో కళ్యాణ్ రామ్ ద్విపాత్రాభినయం చేశాడు. భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం ఆగస్టు 5న అట్టహాసంగా విడుదల కాబోతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో.. ఓవైపు వరుస అప్డేట్స్ మరోవైపు ప్రచార కార్యక్రమాలతో మేకర్స్ సినిమాపై మంచి బజ్ ను క్రియేట్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే సంయుక్త మీనన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె వృత్తిపరమైన విషయాలే కాకుండా వ్యక్తిగత విషయాలను సైతం షేర్ చేసుకుంది. నటిని అవుతానని అనుకోలేదని అనుకోకుండా అవకాశం రావడంతో సినిమాలు చేశానని చెప్పుకొచ్చిన సంయుక్త.. మలయాళంలో తాను చేసిన సినిమాలు మంచి గుర్తింపును తీసుకొచ్చాయని తెలిపింది. అలాగే తెలుగులో తొలి అవకాశం 'బింబిసార'లోనే వచ్చినా.. 'భీమ్లా నాయక్' మొదట విడుదలైందని వివరించింది. ప్రస్తుతం సాయి ధరమ్ తేజ్ తో ఓ సినిమా ధనుష్ తో 'సార్' మలయాళంలో ఓ పెద్ద సినిమా చేస్తున్నట్లు ఆమె తెలిపింది.

# ఐటం పాటల్లో శ్రీలీల.. కిసిక్ బ్యూటీ కండీషన్ అప్పై!



కిసిక్ పాటతో శ్రీలీల పాన్ ఇండియాలో ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క పాట అమ్మడిని రాత్రికి రాత్రే ఫేమస్ చేసింది. కిసిక్ పాటతో శ్రీలీల పాన్ ఇండియాలో ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క పాట అమ్మడిని రాత్రికి రాత్రే ఫేమస్ చేసింది. ఎంతో మంది భామలున్నా ఆ ఛాన్స్ సుకుమార్ కేవలం శ్రీలకు మాత్రమే ఇచ్చాడు. అమ్మడు కూడా ఆ నమ్మకాన్ని అంతే నిలబెట్టుకుంది. మాస్ అప్పిరియన్స్ తో కుర్రాకారు హృదయాలు దోచేసింది. కిసిక్ లాంటి పాటలు చేయాలంటే? అది శ్రీలీలతో మాత్రమే సాధ్యమవుతుందని ఒక్క పాటతోనే పాన్ ఇండియాకి చాటి చెప్పింది. పుష్ప-2 తో అంతటి సంచలనాన్ని నమోదు చేసింది. అయితే ఆ పాట తర్వాత చాలా మంది తనని ఐటం పాటల్లో నటించమని అడిగారుట. అడిగినంత పారితోషికం చెల్లించడానికి రెడీగా ఉన్నారంది శ్రీలీల. తాను ఎస్ చెప్పాలే గానీ కోట్ల రూపాయలు తన అకౌంట్ లో జమ అవుతాయని తెలిపింది. కానీ వచ్చిన చాలా అవకాశాలు ఇష్టం లేక వదులుకున్నానంది. కేవలం కొన్ని సినిమాల్లో మాత్రమే అలాంటి పాటల్లో నర్తిస్తానని...డబ్బులిస్తారని ఏ సినిమా పడితే ఆ సినిమాలో అలాంటి పాటల్లో నటించనని తెగేసి చెప్పిందిట. ఐటం పాటల్లో నటించిన తనకంటూ కొన్ని కండీషన్లు ఉన్నాయని...

వాటికి లోబడే పని చేస్తానని తెలిపింది. జాతీయ స్థాయి చిత్రాల్లో నటించాలనే ఆశను వ్యక్తం చేసింది. అలాంటి సినిమా అవకాశాలు వస్తే వదులుకోనని తెలిపింది. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగు అమ్మాయిగా తనని గుర్తిస్తున్నారంది. ఇతర భాషల్లో అవకాశాలు వచ్చినంత మాత్రాన తెలుగు సినిమాలకు దూరమవుతానని అనుకోవద్దు. తన మొదటి ప్రాధాన్యత తెలుగు సినిమాలకేనని తెలిపింది. తెలుగులో పాటు ఇతర భాషల అవకాశాల్ని బ్యాలెన్స్ చేస్తూ కెరీర్ లో ముందు కెళ్తానని స్పష్టం చేసింది.

# 'ఛావా' కారణంగా నాగ్‌పూర్ అల్లర్లు.. టెన్షన్‌లో నటి!

ఇప్పుడు స్వరా 'ఎక్స్'లో పోస్ట్ చేసిన రెండు ట్వీట్లు దుమారం రేపుతున్నాయి. చాలా కాలంగా పరిశ్రమకు దూరంగా ఉన్న బాలీవుడ్ నటి స్వర భాస్కర్ ఇండస్ట్రీలో పలు అంశాలపై నిరంతరం సోషల్ మీడియాల్లో తన అభిప్రాయం చెబుతున్నారు. వీటిలో కొన్ని వివాదాల్ని కూడా మోసుకొస్తున్నాయి. ఇప్పుడు స్వరా 'ఎక్స్'లో పోస్ట్ చేసిన రెండు ట్వీట్లు దుమారం రేపుతున్నాయి. వీటిలో నాగ్‌పూర్ అల్లర్లకు 'ఛావా' సినిమానే కారణం అని ఒక ట్వీట్ లో పేర్కొనగా, మరొక ట్వీట్‌లో నటుడు కునాల్ కమ్రాను ప్రశంసిస్తూ, ఏక్‌నాథ్ షిండే కి వ్యతిరేకంగా ట్వీట్ చేయడం హాట్ టాపిగ్గా మారింది. స్వరా పోస్టలలో ఒకదానిలో "ఛావా చిత్రం రెచ్చగొట్టేది. విక్కీ కౌశల్ - నిర్మాతలు నాగ్‌పూర్ అల్లర్లకు బాధ్యులు. ఈ చిత్రాన్ని భారతదేశం అంతటా నిషేధించాలి" అని రాశారు. అదే సమయంలో రెండవ ట్వీట్‌లో "కునాల్ కమ్రా కామెడీ షో ఒక కళ" అని రాశారు. షిండే మద్దతుదారులే ఈ విధ్వంసానికి బాధ్యులు! అని కూడా ట్వీట్ లో రాసారు. ఈ రెండు ట్వీట్లు ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఇవి ప్రజల దృష్టిని విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అయితే నెటిజనుల నుంచి ఊహించని విమర్శలు ఎదురవ్వడంతో స్వరా తాజాగా దీనిపై స్పందించారు. ఈ ట్వీట్‌లను తాను చేయలేదని, ఇవన్నీ నకిలీ ట్వీట్లు అని పేర్కొన్నారు. దయచేసి వాస్తవాలను తెలుసుకోండి అని కూడా స్వరా అభ్యర్థించారు ఫేక్ పోస్ట్‌లకు సంబంధించిన కొన్ని స్క్రీన్‌షాట్‌లను స్వరా షేర్ చేసారు. మూర?పు రైటిస్టులు మళ్ళీ వారు చేయగలిగినది చేయడం ప్రారంభించారు

# నివాస్ సినిమా న్యూస్

## మాళవిక అందం పాల మీగడ సొగసు!



నటి కం మోడల్ మాళవిక శర్మ టాలీవుడ్ లో పెద్ద కెరీర్ ని ఆశిస్తున్న సంగతి తెలిసిందే. కానీ కాంపిటీషన్ లో రయ్ మని దూసుకెళ్లడానికి చాలా సమయం పడుతుందని అర్థం చేసుకుంది. ఈ బ్యూటీ ప్రస్తుతం న్యాయశాస్త్రంలో పట్టా పొంది లాయర్ గా ప్రాక్టీస్ చేస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు నటనను వాణిజ్య ప్రకటనల రంగాన్ని విడిచిపెట్టడం లేదు.సోషల్ మీడియాల్లోనూ చాలా యాక్టివ్ గా ఉండే మాళవిక శర్మ తరచూ తన ఫోటోషూట్లను అభిమానులకు షేర్ చేస్తోంది.